ఫాస్ఫరస్ దాని సమ్మేళనాలు

ఫాస్ఫరస్ ఉనికి

1. ఫాస్ఫోరైట్ రసాయన సాంకేతం?

జ. $Ca_3(PO_4)_3$

2. $3Ca_3(PO_4)_2Cacl_2$ ఫార్ములాను సూచించే మూలక సమ్మేళనం?

జ. క్లోరపటైట్

3. కోడిగుడ్డు, ఎముక మజ్జ, మెదడులో లభించే పదార్థం?

జ. ఫాస్ఫరస్

4. ఎముకలో కాల్షియం ఫాస్ఫేట్ ఎంత శాతం ఉంటుంది?

జ. 50 నుంచి 60 శాతం

5. ఎముకలను ఇనుప పాత్రలో వేసి గాలి తగలకుండా వేడి చేయడాన్ని ఏమంటారు?

జ. నిర్వాత స్వేదనం

6. ఫాస్ఫరస్ లభించే ప్రధాన వనరులు?

జ. ఫాస్ఫోరైట్, క్లోరపటైట్, ఫ్లోరపటైట్

7. ఎముకలను నిర్వాత స్వేదనం చేయగా ఏర్పడిన మిశ్రమాన్ని దేని సమక్షంలో వేడిచేసిన తెల్లని బూడిద ఏర్పడుతుంది?

జ. వాయు సమక్షంలో

8. ఎముకలను వేడిచేయగా ఏర్పడిన తెల్లని బూడిదలో కాల్షియం ఫాస్ఫేట్ శాతం?

జ. 85 శాతం

9. కాల్షియం ఫాస్ఫేట్‌కు గాఢ సల్ఫ్యూరికామ్లం కలిపి వేడిచేయగా ఏర్పడే పదార్థాలు?

జ. కాల్షియం సల్ఫేట్, ఫాస్ఫారికామ్లం

10. ఫాస్ఫరికామ్లం సాంకేతికం?

జ. H_3PO_4

11. మెటా ఫాస్ఫారికామ్లం రసాయన ఫార్ములా?

జ. HPO_3

12. ఫాస్ఫరస్ మూలకం సాంకేతికం?

జ. P_4

13. ఫాస్ఫారికామ్లం నుంచి ఫాస్ఫరస్‌ను పొందడానికి కలపాల్సిన పదార్థం?

జ. కోక్ (బొగ్గు)

14. కాల్షియం సల్ఫేట్‌కు మరో పేరు?

జ. జిప్సం ($CaSO_4$)

విద్యుత్ పద్ధతి

15. లవణ ఫాస్ఫేట్ నుంచి ఫాస్ఫరస్‌ను పొందడానికి ఉపయోగించే పద్ధతి?

జ. విద్యుత్ పద్ధతి

16. విద్యుత్ పద్ధతి ద్వారా ఫాస్ఫరస్‌ను పొందేటపుడు విద్యుత్ కొలిమిలో ఉంచే పదార్థాలు?

జ. కాల్షియం ఫాస్ఫేట్, ఇసుక, కోక్

17. విద్యుత్ పద్ధతి ద్వారా ఫాస్ఫరస్ తయారీలో విద్యుత్ కొలిమిని ఎంత ఉష్ణోగ్రతకు వేడి చేస్తారు?

జ. 1500^oC

18. భాస్వరం తయారీలో విద్యుత్ కొలిమి అడుగు భాగాన వ్యర్థ పదార్థంగా తొలగించే పదార్థం?

జ. కాల్షియం సిలికేట్

19. ఫాస్ఫరస్ ఆవిర్లనుంచి ఫాస్ఫరస్‌ను పొందడానికి దేనిలో చల్లబరచాలి?

జ. నీటిలో

20. కాల్షియం సిలికేట్ ఫార్ములా?

జ. $CaSiO_3$

21. ఎముకల్లో ఫాస్ఫరస్ లభించే సంయోగ రూపం?

జ. కాల్షియం ఫాస్ఫేట్

22. ఫాస్ఫరస్‌లో ఉండే మలినాలను తొలగించడానికి కలపాల్సిన మిశ్రమ పదార్థం?

జ. పొటాషియం డైక్రోమేట్, గాఢ H_2SO_4

23. ఫాస్ఫరస్‌లో ఉండే మలినాలు?

జ. కార్బన్

24. ఫాస్ఫరస్ నంచి సల్ఫ్యూరికామ్లాన్ని తొలగించడానికి ఉపయోగించే పరికరం?

జ. ఛామాయిస్ అనే ప్రత్యేక తోలు

25. ఫాస్ఫరస్ ఘనీభవన స్థానం?

జ. 44^oC

26. ఫాస్ఫరస్ చర్యాశీలత ఎక్కువగా ఉండడం వల్ల దీనిని దేనిలో నిల్వ ఉంచాలి?

జ. నీటిలో

27. ఫాస్ఫరస్ వాసన?

జ. వెల్లుల్లి వాసన

28. ఫాస్ఫరస్ పరిశ్రమల్లో పనిచేసే వారికి వచ్చే ఎముకలకు సంబంధించిన జబ్బు?

జ. ఫాసీజా

29. తెల్లని ఫాస్ఫరస్ గాలిలో త్వరగా మండి విడుదల చేసే పొగలు?

జ. తెల్లని ఫాస్ఫరస్ పెంటాక్సైడ్

30. తెల్ల భాస్వరం గాలిలో మండే ఉష్ణోగ్రత?

జ. 35^oC

31. చీకటిలో భాస్వరాన్ని గాలిలో ఉంచితే నెమ్మదిగా మండి మెరవడాన్ని ఏమంటారు?

జ. ఫాస్ఫారిజన్స్

32. ఫాస్ఫరస్ పెంటాక్లైడ్ ఫార్ములా?

జ. P_2O_5

33. చల్లని జ్వాలా ప్రయోగంలో ఫ్లాస్క్‌లో ఉంచిన పదార్థాలు?

జ. తెల్లభాస్వరం, గాజుదూది

34. చల్లని జ్వాలా ప్రయోగంలో ఫాస్ఫరస్ ఆవిర్లను మండించడానికి తోడ్పడే వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

35. ఫాస్ఫరస్, కాల్షియంతో చర్యనొంది ఏర్పరిచే పదార్థం?

జ. కాల్షియం ఫాస్ఫైడ్

36. ఫాస్ఫరస్‌ను సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణంలో కరిగిస్తే సోడియం హైపో ఫాస్ఫేట్, ఫాస్ఫీన్ వాయువులు ఏర్పడడాన్ని సమీకరణ రూపంలో సూచించండి?

జ. $4P + 3NaOH + H_2O \rightarrow PH_3 + 3NaH_2PO_2$

37. ఫాస్ఫీన్ వాయువు సాంకేతికం?

జ. PH_3

38. సోడియం హైపోఫాస్ఫేట్ ఫార్ములా?

జ. NaH_2PO_2

39. భాస్వరం దేనిని క్షయకరణం చెందించి నైట్రోజన్ డై ఆక్సైడ్‌ను ఏర్పరుస్తుంది?

జ. HNO_3(నత్రికామ్లం)

40. ఎలుకలను చంపడానికి వాడే పదార్థం?

జ. తెల్ల భాస్వరం

41. ఫాస్ఫార్ బ్రాంజ్ మిశ్రమంలోని పదార్థాలు?

జ. రాగి, టిన్, భాస్వరం

42. అగ్గిపెట్టల పరిశ్రమలో ఎక్కువ ఉపయోగించేది?

జ. ఫాస్ఫరస్

43. అగ్గిపుల్ల చివర ఉండే రసాయనాలు?

జ. పొటాషియం క్లోరేట్, ఏంటిమొని సల్ఫైడ్, బంకమన్ను

44. అగ్గిపెట్టె పక్క భాగంలో ఉండే రసాయన పదార్థాలు

జ. ఎర్ర భాస్వరం, ఏంటిమొని సల్ఫైడ్, గాజుముక్కలు

45. అగ్గి పుల్ల చివరను మండించేది?

జ. ఏంటి మొనీ సల్ఫైడ్

46. అగ్గిపుల్ల చివర మండడానికి తోడ్పడే ఆక్సిజన్‌ను అందించే పదార్థం?

జ. పొటాషియం క్లోరేట్

47. అగ్గిపుల్లను గీసినప్పుడు మొదట మండే రసాయన పదార్థం?

జ. ఎర్ర భాస్వరం

48. భాస్వరంలోని మలినాలను ఆక్సీకరణం చేసి తొలగించడానికి కలపాల్సిన పదార్థం?

జ. పొటాషియం డై క్రోమేట్ ($K_2Cr_2O_7$)

49. ఫాస్ఫరస్ క్లోరిన్‌తో చర్యపొంది ఏర్పరిచే పదార్థాలు?

జ. ఫాస్ఫరస్ ట్రై క్లోరైడ్, ఫాస్ఫరస్ పెంటా క్లోరైడ్

50. ముదురు రంగు కలిగి పెలుసైన పొడి ఉన్న పదార్థం?

జ. ఎర్ర భాస్వరం

51. తెల్ల భాస్వరం సాంద్రత 1.82 గ్రా/సెం.మీ^{3}గా ఉంటే ఎర్ర భాస్వరం సాంద్రత ?

జ. 2.3 గ్రా/సెం.మీ^{3}

52. శ్మశాన వాటికలో రాత్రిళ్లు మంటలు కనిపించడానికి కారణం?

జ. ఎముకల్లోని తెల్ల భాస్వరం గాలిలో మండి ఫాస్ఫరస్ పెంటాక్సైడ్ పొగను ఏర్పరచడం.

53. జీవులపై విష ప్రభావాన్ని కలిగించే భాస్వరం?

జ. తెల్ల భాస్వరం

54. P_4 అణువులు గొలుసుల నిర్మాణం కలిగి ఉన్నది?

జ. ఎర్ర భాస్వరం

55. ఫాస్ఫరస్ లోహాలతో చర్య జరిపితే ఏర్పడే పదార్థాలు?

జ. లోహ ఫాస్ఫైడ్

56. విద్యుత్ పద్ధతిలో భాస్వరం తయారీలో బొగ్గు (కోక్) పాత్ర?

జ. ఫాస్ఫరస్ పెంటాక్సైడ్‌ను ఫాస్ఫరస్‌గా క్షయకరణం చెందిస్తుంది.

57. తెల్లని, ఎర్రని భాస్వరంల మధ్య గల తేడాను ఎలా గుర్తిస్తారు?

జ. తెల్ల భాస్వరానికి వెల్లుల్లి వాసన కలదు. ఎర్ర భాస్వరానికి వాసన ఉండదు.

58. ఫాస్ఫారికామ్లానికి మరో పేరు?

జ. ఆర్థో ఫాస్ఫారికామ్లం

59. భాస్వరం మూలక రూపంలో లభించదు. కారణం?

జ. భాస్వరం చురుకైన మూలకం కాబట్టి

60. భాస్వరం ఆక్సిజన్‌లో మండి ఏర్పరిచే పదార్థం?

జ. ఫాస్ఫరస్ పెంటాక్సైడ్

61. ఫాస్ఫరస్ పెంటాక్సైడ్‌ను వేడి నీటిలో కరిగించగా ఏర్పడే పదార్థం?

జ. ఫాస్ఫారికామ్లం

62. ఫాస్ఫరస్ పెంటాక్సైడ్ చల్లని నీటిలో కరిగి ఏర్పరిచే పదార్థం?

జ. మెటాఫాస్ఫారికామ్లం(HPO_3)

63. సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణంలో భాస్వరాన్ని మరిగిస్తే ఏర్పడే పదార్థాలు?

జ. ఫాస్ఫీన్, సోడియం హైపోఫాస్ఫేట్

64. నీటిలో కరిగే ఫాస్ఫాటిక్ ఎరువుకు అమ్మోనియం మాలిబ్డేట్ ద్రావణం కలిపిన మెరిసే పసుపురంగు అమ్మోనియం ఫాస్ఫో మాలిబ్డేట్ ఏర్పడుట దేనిని గుర్తించడానికి చేస్తారు?

జ. ఫాస్ఫేట్‌ను

65. నీటిని ఆకర్షించే స్వభావం ఎక్కువగా ఉండి నిర్జలీకరణిగా పని చేసేది?

జ. P_2O_5

66. పారిశ్రామికంగా ఫాస్ఫారికామ్లం తయారీకి ఉపయోగించే పదార్థాలు?

జ. కాల్షియం ఫాస్ఫేట్‌పై గాఢ సల్ఫ్యూరికామ్లం

67. ఎర్ర భాస్వరాన్ని ఏ నిష్పత్తిలో నైట్రికామ్లంతో వేడి చేసి ఫాస్ఫారికామ్లాన్ని పొందొచ్చు?

జ. 1 : 1 నిష్పత్తి

68. త్రిక్షార ఆమ్లమని దేనిని పిలుస్తారు?

జ. ఫాస్ఫారికామ్లం

69. త్రిక్షార ఆమ్లం అంటే?

జ. మూడు తొలగించ వీలున్న హైడ్రోజన్ పరమాణువులు కలది

70. సోడియం హైడ్రోజన్ ఫాస్ఫేట్ ఫార్ములా?

జ. NaH_2PO_4

71. Na_2HPO_4 సాంకేతికం ఉన్న సమ్మేళనం?

జ. డై సోడియం హైడ్రోజన్ ఫాస్ఫేట్

72. ఫాస్ఫాటిక్ ఎరువులు, మందుల తయారీలో ఉపయోగించేది?

జ. ఫాస్ఫారికామ్లం

73. ఫాస్ఫేట్ రాయిపై గాఢ సల్ఫ్యూరికామ్లం చర్యవల్ల ఏర్పడేది?

జ. సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్

74. కాల్షియం సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్ ఫార్ములా?

జ. $Ca(H_2PO_4)_2\ H_2O + 2CaSO_4\ 2H_2O$

75. ఉదక గ్రాహక పదార్థం?

జ. P_2O_5

76. ఫాస్ఫారిక్ ఆమ్లాన్ని త్రిక్షార ఆమ్లం అనడానికి కారణం?

జ. ఇది క్షారంతో కలిసి వివిధ రకాల లవణాలను ఏర్పరుస్తుంది.

77. మంచి ఫాస్ఫాటిక్ ఎరువుగా గుర్తించినది?

జ. సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్

78. ఫాస్ఫరస్ ఘనీభవన స్థానాన్ని నీటిలో ఉంచి మాత్రమే కనుక్కుంటారు ఎందుకు?

జ. ఫాస్ఫరస్ అధిక చర్యాశీలత వల్ల

79. ఫాసీజా జబ్బు వచ్చే అవకాశమున్న పరిశ్రమ?

జ. ఫాస్ఫరస్ పరిశ్రమ

80. ఫాసీజా జబ్బు మానవుడిలో ఏ భాగంపై ప్రభావం చూపుతుంది?

జ. దవడ ఎముకలను నశింప చేస్తుంది.

81. ఫాస్ఫారికామ్లాన్ని కోక్‌తో కలిపి స్వేదనం చెందించడానికి ఉపయోగించే పాత్ర?

జ. మట్టి పాత్ర

82. విద్యుత్ పద్ధతిలో భాస్వరం తయారీలో కొలిమి పైభాగం నుంచి వెలువడేది?

జ. కార్బన్ మోనాక్సైడ్, ఫాస్ఫరస్ ఆవిరులు

83. లేత పసుపు రంగు మెత్తని ఘనపదార్థం రూపంలో ఉన్న ఫాస్ఫరస్?

జ. తెల్ల ఫాస్ఫరస్

84. ఎర్ర భాస్వరం మరిగే స్థానం?

జ. $417^{o}C$

85. తెల్ల భాస్వరం మరిగే స్థానం?

జ. $280^{o}C$.

86. తెల్ల భాస్వరం పరమాణుకత ఏ విధంగా ఉంటుంది?

జ. 4 పరమాణువులు కలిసి విడి అణువులను ఏర్పరుస్తాయి.

87. స్కార్లెట్ భాస్వరం రంగు?

జ. ముదురు ఎరుపు రంగు

88. చల్లని జ్వాల ప్రయోగంలో ఫ్లాస్క్‌ను వేడి చేస్తూ వాహక నాళం ద్వారా పంపే వాయువు?

జ. CO_2 వాయువు

89. కాల్షియం ఫాస్ఫైడ్ ఫార్ములా?

జ. Ca_3P_2

90. ఎముకలను నిర్వాత స్వేదనం చేస్తే ఏర్పడే మిశ్రమం?

జ. కాల్షియం ఫాస్ఫేట్, చార్కోల్ మిశ్రమం